శనగ సాగుపై ఆసక్తి


తాంసి శివారులో సాగు చేస్తున్న శనగ

- భారీగా తగ్గిన పత్తి దిగుబడులు
- పత్తిని తొలగించి శనగ సాగుకు సిద్ధమవుతున్న రైతులు

తాంసి: వానాకాలం సీజన్‌లో రైతులు సాగుచేసిన పత్తి ఆశించిన దిగుబడులు రాకపోవడంతో రైతులు శనగ సాగువైపు మొగ్గు చూపుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు సాగుచేసిన పత్తి పూత, కాత సమయంలో వర్షాలు వల్ల దెబ్బతింది. దీంతో తెగుళ్ల ఆశించి దిగుబడి తగ్గింది. అయితే రైతులు పత్తి పంటను తొలగించి శనగ, గోధుమ, మొక్కజొన్న సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

ఎకరానికి ఐదు క్వింటాళ్లే..

పత్తి పంటను చివరి వరకు కాపాడిన రైతులకు చేతికొచ్చే సమయంలో వర్షాలు కురవక దిగుబడి అమాంతం తగ్గింది. కనీసం పెట్టుబడి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చస్తున్నారు. తాంసి, భీంపూర్ మండలంలో మొత్తం 45వేల ఎకరాలలో రైతులు పత్తి సాగుచేశారు. సెప్టెంబర్‌లో వర్షాలు సరిగా కురవక భూమిలో తేమశాతం తగ్గి పంటలు దెబ్బతిన్నాయి. దీనికి తోడు తెగుళ్ల కారణంగా కాత కూడా సరిగా కాయలేదు. పత్తి ఎకరాకు 4 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి కూడా రావడం లేదని వాపోతున్నారు. రూ.25 నుంచి రూ.35 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టినా.. సరైన దిగుబడి రాక అప్పుల పాలవుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు రూ.6,900 ధరకే కొనుగోలు చేస్తున్నారు.

భారీగా శనగ సాగు..

తాంసి, భీంపూర్ మండలాల్లో రైతులు పత్తిని తొలగించి శనగ పంటను సాగు చేస్తున్నారు. మండలంలో 5 వేల ఎకరాలకు పైగా శనగ సాగు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. బోరుబావులు వసతి ఉన్న రైతులు శనగ సాగు కోసం భూములను సిద్ధం చేసుకుంటున్నారు. తాంసి సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల యాసంగి కోసం 200 క్వింటాళ్ల శనగ విత్తనాలను అందుబాటులో ఉంచగా.. ఇప్పటికే రైతులు 100 క్వింటాళ్లకు పైగా శనగ విత్తనాలు కొనుగోలు చేశారు. ప్రస్తుతం రైతులు సాగుచేసిన శనగ పంట ఆశాజనకంగా ఉండడంతో పాటు వాతావరణం సహకరించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సాగు చేస్తున్నాం



సరైన వర్షాలు కురవక ఈఏడాది పత్తి పూర్తిగా దెబ్బతింది. ఆరు ఎకరాలలో పత్తి సాగు చేశాను. కానీ సరైన దిగుబడి రాలేదు. ఎకరాకు 5 క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడి వచ్చింది. ప్రస్తుతం పత్తి పంటను తీసేసి శనగ వేస్తున్నాను.

– సోమ స్వామిరెడ్డి, జామిడి

ప్రభుత్వం ఆదుకోవాలి



పత్తిని సాగుచేసి పంట చేతికి వచ్చే సమయంలో నష్టపోయి దిగుబడి రాని రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి. సరిపడా వర్షాలు కురవక పత్తికి ఆశించిన దిగుబడి రాక నష్టపోయారు. మళ్లీ ఇప్పుడు వర్షాల వలన నల్లగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం పత్తిని తొలగించి శనగ సాగు చేసేందుకు సిద్ధమవుతున్న.

– మల్లేల ఆనంద్, కప్పర్ల

క్లుప్తంగా

ఘనంగా దహెండి

తలమడుగు: మండలంలోని కుచులాపూర్‌లో కార్తీకమాసం పురస్కరించుకొని మంగళవారం డప్పుచప్పుళ్లతో ఊరేగింపు నిర్వహించి ఆలయానికి చేరుకొని దహెండి నిర్వహించారు. భక్తులు భజన గీతాలతో ఆడిపాడారు. అనంతరం ఉట్టి పగలగొట్టి భక్తులకు ప్రసాదం పంచారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వాడుగురే విజయ్ మాట్లాడుతూ.. వందేళ్ల నుంచి సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహితి ప్రభుదేవ్‌రావ్, సల్ల దేవన్న, గీస మల్లయ్య, రాజేశ్వర్, ప్రభాకర్, వామన్ పాల్గొన్నారు.

పొదుపు ఖాతా ఉండాలి

ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరికీ బ్యాంకులో పొదుపు ఖాతా ఉండాలని నాబార్డు ఎఫ్ఎల్‌సీ లోకరాం రెడ్డి, ఇంద్రవెల్లి ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ మెస్రం కోసేరావ్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని సమాక గ్రామంలో బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. పొదుపు ఖాతాలు తెరిచి ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్ష భీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి కొత్త రుణాలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు ఫీల్డ్ అధికారి రంగనాథ్, సర్పంచ్ సోయం రంభాబాయి, గ్రామస్తులు భీంరావ్, పెందోర్ భగవంత్‌రావ్‌పటేల్ పాల్గొన్నారు.

వైన్స్‌ల వద్ద రద్దీ

ఇచ్చోడ: మండల కేంద్రంలో మంగళవారం వైన్స్‌ల వద్ద మందుబాబుల రద్దీ కనిపించింది. గురువారం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 48 గంటల ముందు ఎక్సైజ్ అధికారులు వైన్స్‌లను మూసివేస్తారు. దీంతో మందు కోసం వైన్స్‌ల వద్ద జనాల సందడి కనిపించింది.

ముగిసిన ఎన్నికల ప్రచారం

నేరడిగొండ: మండలంలో ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగిసింది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వడూర్, వాంకిడి, బుగ్గారం, నేరడిగొండ, కుమారి, తర్నం, కొర్టికల్, లింగట్ల తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ తరపున అనిల్ జాదవ్, బీజేపీ తరపున సోయం బాపురావు, కాంగ్రెస్ తరపున ఆడె గజేందర్‌లను గెలిపించాలని వేర్వేరుగా ప్రచారం చేపట్టారు.

'అన్నివర్గాల ప్రజలు ఆదరిస్తున్నారు'

బోథ్: బోథ్ నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని బోథ్ కాంగ్రెస్ అభ్యర్థి ఆడె గజేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్‌లో చేరగా.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతిఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

తాంసి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం బోథ్ అభ్యర్థి గజేందర్‌కు మద్దతుగా మండల కేంద్రంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకుడు దేవిదాస్, చిన్న రాంరెడ్డి, రామన్న యాదవ్, రాములు, రాకేశ్, గంగారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆడే గజేందర్

'కోవ లక్ష్మిని గెలిపించాలి'

నార్నూర్: ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోవ లక్ష్మిని గెలిపించాలని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీలో నిర్వహించారు. అనంతరం చోర్‌గావ్, బాబేఝరి, సుంగాపూర్ గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి రాష్ట్రంలో జరిగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు న్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జ్ఞానోబా పుష్కర్, షేక్ దాదేఅలి, సయ్యద్‌ఖాశీం, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న రాథోడ్ జనార్దన్

పెరిగిన ఓటర్ల సంఖ్య

ఇచ్చోడ: నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య మరొకసారి పెరిగింది. అక్టోబర్ 4న విడుదల చేసిన జాబితా ప్రకారం 2,06,690 ఓటరు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఈనెల 10న విడుదల మార్పులు, చేర్పులతో తుది జాబిను అధికారులు ప్రకటించారు. తుది జాబిత ప్రకారం 2,080,48 ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో 1358 ఓటర్లు పెరిగాయి.

తుదిజాబితా ఓటర్ల వివరాలు..

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
భీంపూర్	9,130	9,802	-	18,932
తాంసి	6,474	7,051	-	13,525
తలమడుగు	13,190	13,813	-	27,003
గుడిహత్నూర్	11,987	12,392	-	24,379
ఇచ్చోడ	16,582	17,406	01	33,989
సిరికొండ	3,373	3,552	-	6,925
బజార్‌హత్నూర్	11,408	11,770	-	23,178
బోథ్	17,902	19,112	01	37,015
నేరడిగొండ	11,235	11,866	01	23,102
మొత్తం	1,01281	1,06,764	03	2,08,048

మహాత్మా జ్యోతిబా పూలేకు నివాళి

ఆదిలాబాద్‌రూరల్: మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహా ప్రజ్ఞా బుద్ధవీహార్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భుక్తపూర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞా కుమార్, రత్నాజాడే ఉదయ్ కుమార్, ముత్యాల సురేశ్, రాహుల్, సుగుదేవ్, హరీష్, నందకుమార్, విశాల్, దినేష్ డోంగ్రే, పింటూ పాల్గొన్నారు.

బడుగు, బలహీనుల అభివృద్ధికి కృషి

ఎదులాపురం: బడుగు, బలహీనుల అభివృద్ధికి మహాత్మా జ్యోతిబా పూలే ఎంతో కృషి చేశారని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు జగన్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జ్యోతిబా పూలే వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సురేశ్, నితిన్, రవికుమార్, అయు పటేల్, తిరుపతి, భీంరావు పాల్గొన్నారు.


బేలలో..

బేల: మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే మార్కెట్ కూడలితో పాటు టాక్లీ, జూనోని గ్రామాల్లో మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి నిర్వహించారు. మాలీ సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు పూలే విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వాడయి వివేక్, మాలీ సంఘం నాయకులు గుర్నులే సురేశ్, షిండే అంబదాస్, నాగోసే మురళీధర్, చౌదరి సంతోష్ పాల్గొన్నారు.


ఎదులాపురం: నివాళులర్పిస్తున్న నాయకులు

తలమడుగు: మండలంలోని కుచులాపూర్‌లో పూలే వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నాయకులు రాగి దీపక్, రాగి వామన్, రాములు జనార్దన్, విజయ్, రాజేశ్వర్, జక్కుల ప్రభాకర్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అధ్యాపకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయం ఖాయం

- ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: బీఆర్ఎస్ విజయాన్ని కాంగ్రెస్, బీజేపీలు అడ్డుకోలేవని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డైట్ కళాశాల మైదానం నుంచి పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ సాగింది. అంబేద్కర్ చౌక్‌లో ఆయన మాట్లాడుతూ.. డబుల్ ఇంజన్ సర్కార్ నాటకాలు తెలంగాణలో సాగవన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ, రాహుల్ గాంధీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు సన్నబియ్యం, గ్యాస్ సిలిండర్‌ను రూ.400లు, రూ.15లక్షల ఆరోగ్యశ్రీ బీమా, రైతు కూలీలు మరణిస్తే రూ.5లక్షల అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, సాజిదొద్దీన్, యూనుస్ అక్బాని, అజయ్, బండారి సతీష్ పాల్గొన్నారు.


ఆదిలాబాద్‌టౌన్: ప్రజలకు అభివాదం చేస్తున్న జోగు రామన్న

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

ఆదిలాబాద్‌రూరల్: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని యాపల్‌గూడ, మావల మండలాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్‌రూరల్, మావల ఎంపీపీ గండ్రత్ రమేశ్, దర్శనాల సంగీత, నల్ల రాజేశ్వర్, ఏవన్, మేస్రం పరమేశ్వర్ పాల్గొన్నారు.


ఆదిలాబాద్‌టౌన్: ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటా

- బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్

గుడిహత్నూర్/బోథ్: ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. ఆదుకుంటానని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం గుడిహత్నూర్, బోథ్ మండల కేంద్రాల్లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కరమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ చీకటి రోజులు వస్తాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు తిరుమల్ గౌడ్, ఆడే శీల, సర్పంచ్ సునీత, జాదవ్ రమేశ్, సంజీవ్ ముండే, జీటీ నాయక్, సలీంఖాన్, షగీర్, సంతోష్ గౌడ్, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


గుడిహత్నూర్: ఓటు అభ్యర్థిస్తున్న అనిల్ జాదవ్

సిరికొండ/ఇచ్చోడ/తాంసి: సిరికొండ మండల కేంద్రంతో పాటు ఇచ్చోడ మండలంలోని కోకస్మన్నూర్, తలమద్రి, జామిడి గ్రామాల్లో మాజీ ఎంపీ గొడం నగేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్‌జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. తాంసి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అరుణ్ ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.


తాంసి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీజేపీతోనే సుస్థిర పాలన

- బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావు

ఇచ్చోడ: బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమని బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోను అమలు చేస్తామన్నారు. ప్రతిఆరు నెలలకు ఒక్కసారి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను సజావుగా సాగే విధంగా కృషి చేయాలని కోరారు. సమావేశంలో దక్షిణ మధ్యరైల్వే బోర్డు సభ్యులు రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు కధం బాబారావు, హరినాయక్, కేంద్రే నారాయణ, బాలాజీ పాల్గొన్నారు.

తాంసి: బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావును భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు గిరిగాం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, రాజు, సుభాష్, మహేందర్, పోచ్చన్న పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సోయం బాపూరావు

బోథ్: మండలంలోని పట్నాపూర్, ఇంకర్‌పల్లె, అందూర్‌తో గ్రామాల్లో బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బోథ్‌లో భారీ మెజార్టీతో గెలువబోతున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలకు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో జీవీ. రమణ, పట్నాపూర్ సర్పంచ్ సుగుణ, భోజన్న, భూమన్న పాల్గొన్నారు.


తాంసి: ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్

ఖానాపూర్: నియోజకవర్గ అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి భుక్య జాన్సన్‌నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. మంత్రి కేటీఆర్ సహకారంతో ఖానాపూర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంకం రాజేందర్, ఖలీల్, పరిమి సురేశ్, లత, కారింగుల సంకీర్తన, సుమన్, జన్నారపు విజయలక్ష్మి, కావలి సంతోశ్, తొంటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


ఖానాపూర్‌లో మాట్లాడుతున్న జాన్సన్‌నాయక్

ప్రజలు ఆలోచించి ఓటేయండి

కడెం: ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు పైడిపల్లి రవీందరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. ఈసందర్భంగా దస్తురాబాద్ మండలం అకొండపేట్‌కు చెందిన పలువురు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రవీందర్‌రావు పేదల భూములు గుంజుకున్నారని కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సుధాకర్ రావు, వెంకటేశ్, రాజన్న, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి 'కంది'

కైలాస్‌నగర్/ఆదిలాబాద్‌రూరల్: ఆశీర్వదించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని భాగ్యనగర్, గాంధీనగర్, ఇందిరానగర్, వరలక్ష్మినగర్, హమాలీవాడ, క్రాంతినగర్, చిల్కూరి లక్ష్మినగర్, రణదీవెనగర్ కాలనీల్లో రోడ్ షో నిర్వహించారు. అలాగే ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరిలో ప్రచారం చేశారు. కాంగ్రెస్‌కు ప్రజల నుంచి వస్తున్న స్పందన, ఆదరణ చూస్తే జోగు రామన్న ఓడిపోవడం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి, ముడుపు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనంద్‌రావ్ అన్నారు. మంగళవారం మండలంలోని మలేబోరిగామ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కంది శ్రీనివాస రెడ్డికి చేయి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

ఎదులాపురం: కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మాట్లాడారు. నాయకులు అఫ్రోజ్, సలీం, చందు, ముజీబ్, జాషువా, నరేశ్ పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో మాట్లాడారు.


మాట్లాడుతున్న కంది శ్రీనివాసరెడ్డి

'ఒక్కసారి ఆశీర్వదించండి'

ఇంద్రవెల్లి: ఒక్కసారి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఖానాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ భొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, జన్నారం, ఉట్నూర్ మండల కేంద్రాల్లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మీర్జా యాకుబ్‌బేగ్, ముఖడే ఉత్తం, మహ్మద్ జహీర్, మెస్రం చిత్రు, సోమేరే నాగోరావ్, సోమసే వెంటక్‌రావ్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న వెడ్మ భొజ్జు పటేల్